# Phone call between Prime Minister Shri Narendra Modi and H.E. Ibrahim Mohamed Solih, President of the Republic of Maldives

July 14, 2021

July 14, 2021

# ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కి, మాల్దీవ్స్ గణతంత్రం అధ్యక్షుడు మాన్య శ్రీ ఇబ్రాహిం మొహమద్ సోలిహ్ కు మధ్య టెలిఫోన్ ద్వారా జరిగిన సంభాషణ

**జూలై 14, 2021**

మాల్దీవ్స్ గణతంత్రం అధ్యక్షుడు శ్రీ ఇబ్రాహిం మొహమద్ సోలిహ్ తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న టెలిఫోన్ ద్వారా మాట్లాడారు.

కోవిడ్ మహమ్మారి కి వ్యతిరేకం గా పోరాటం లో భారతదేశం సహకారాని కి, సమర్థన కు గాను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కి అధ్యక్షుడు శ్రీ సోలిహ్ ధన్య వాదాలు తెలిపారు.

భారతదేశం సమర్థన తో మాల్దీవ్స్ లో అమలవుతున్న అభివృద్ధి పథకాల లో పురోగతి ని నేత లు ఇరువురు సమీక్షించారు. కోవిడ్ మహమ్మారి తాలూకు ప రిమితులు ఉన్నప్పటికీ, ఆ పథకాలు శరవేగం గా అమలు జరుగుతుండడం పట్ల వారు సంతృప్తి ని వ్యక్తం చేశారు.

భారతదేశం అనుసరిస్తున్న ‘నేబర్ హుడ్ ఫస్ట్’ సూత్రం లోను, సెక్యూరిటీ ఎండ్ గ్రోత్ ఫార్ ఆల్ ఇన్ ద రీజియన్ (ఎస్ఎజిఎఆర్) తాలూకు సముద్ర సంబంధి దృష్టి కోణం లోను మాల్దీవ్స్ ఒక కేంద్రీయ స్తంభం గా ఉందని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

మాల్దీవ్స్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ అబ్దుల్లా శాహిద్ ఐక్య రాజ్య సమితి సాధారణ సభ కు అధ్యక్షుని గా ఎన్నికైనందుకు గాను అధ్యక్షుడు శ్రీ ఇబ్రాహిం మొహమద్ సోలిహ్ కు ప్రధాన మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

నేత లు ఉభయుల మధ్య టెలిఫోన్ ద్వారా జరిగిన సంభాషణ మొత్తం మీద ద్వైపాక్షిక సంబంధాల ను పరిశీలించేందుకు, ఇరు దేశాల మధ్య ప్రస్తుతం కొన

సాగుతున్న గణనీయమైనటువంటి సహకారాని కి మరింత జోరు ను, మార్గదర్శక త్వాన్ని అందించేందుకు ఒక అవకాశాన్ని కల్పించింది.

**న్యూఢిల్లీ**
**జూలై 14, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.